## ప్రిన్సిపాల్, అధ్యాపక బృందానికి సన్మానం



పరిగి, మార్చి 7 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పరిగిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత పద్మావతి, అధ్యాపకురాళ్లు విజయలక్ష్మి, అంజమ్మలను అధ్యాపక బృందం సన్మానించింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యతోనే అన్ని రంగాలలో రాణించవచ్చని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు విల్సన్, గంగాధర్, నరసింహారెడ్డి, సంపత్, జనార్దన్, సాయిలప్ప, ఆంజనేయులు, మహేష్, సత్యనారాయణ, వెంకటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణికి సన్మానం



కులకచర్ల, మార్చి 7 : కులకచర్ల మండలం అంతారం గ్రామానికి చెందిన వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి నీరటి అంజలిని టెన్నిస్ క్రీడాకారిణి గుత్తా జ్వాలా, వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్‌తో కలిసి వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. గ్రామీణ క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. గ్రామీణ క్రీడాకారులు ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారని, వారికి ప్రభుత్వాలు చేయూతనందించాలని తెలిపారు.

## బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల



పరిగి, మార్చి 7 : పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను శుక్రవారం ఆలయం ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సతీమణి ఉమాదేవి ఆవిష్కరించారు. ఈనెల 9, 10, 11 తేదీలలో నిర్వహించే ఆలయ 38వ వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆమె విడుదల చేశారు. ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు గోపాల్, సురేఖ, నాయకులు ఎస్‌పి బాబయ్య, చిన్న నర్సింహులు, వెంకటేశ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



మర్పల్లి, మార్చి 7: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మునీరొద్దీన్ శుక్రవారం చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తారని, ఎండాకాలం సందర్భంగా చలి వేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, నాయకులు రవీందర్, సలీం, మల్లేశ్ యాదవ్, సర్వేశ్, రవి పాల్గొన్నారు.

## బాధితులకు సెల్‌ఫోన్లు అందజేత




కొడంగల్, మార్చి 7: సెల్ ఫోన్లను పోగొట్టుకున్న వారి ఫిర్యాదుల మేరకు సీఈఐఆర్ పోర్టల్‌తో ట్రాక్ చేసి శుక్రవారం బాధితులకు అందించినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. మహ్మద్ ఫజల్( కస్తూర్‌పల్లి), చంద్రశేఖర్ (కొడంగల్), బిచ్చప్ప (చిట్లపల్లి), శంకర్ (మైసమ్మతండా), రాజు (కొడంగల్), చైతన్య(రేగడిమైలారం), చెన్నకేశవులు(కొడంగల్)కు సంబంధించి పోయిన సెల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎస్ఐకి ధన్యవాదాలు తెలిపారు.



వికారాబాద్, మార్చి 7 : వికారాబాద్ పట్టణంలో ఫోన్లు పోగొట్టుకున్న నలుగురికి వారి ఫోన్‌లు రికవరీ చేసి అందజేసినట్లు వికారాబాద్ సీఐ భీమ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సీఈఐఆర్ ద్వారా లభించిన నాలుగు ఫోన్లు బాధితులకు అప్పగించారు.

# కాంగ్రెస్ హామీలన్నీ నీటి మూటలు



ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికుల నిరసన

యాలాల, మార్చి7: కాంగ్రెస్ హామీలన్నీ నీటి మూటలని సీఐటీయూ జిల్లా నాయకులు బుగ్గప్ప విమర్శించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు తక్షణమే అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట కార్మికులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్రామ పంచాయతీ కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించడంతో పాటు, ప్రతి నెల ఒకటో తేదీన వారి అకౌంట్‌లో వేస్తామని ప్రగల్భాలు పలికి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్ని తుంగలో తొక్కి కార్మికులకు మొండి చేయి చూపించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో తమ తల రాతలు మారుతాయని ఎదురు చూసిన ప్రజలకు దక్కింది శూన్యమన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఏదీ కూడా పూర్తి చేయకుండా విఫలమైందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే కార్మికుల పక్షాన ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ యాదగిరికి వినతి పత్రం అందించారు.

### అనంతగిరి అడవికి నిప్పు పెట్టిన వ్యక్తి అరెస్టు

వికారాబాద్, మార్చి 7: వికారాబాద్ పట్టణ సమీపంలోని అనంతగిరి అడవికి నిప్పు పెట్టిన ఓ వ్యక్తిపై అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ మండలం గోధుమగూడ సమీపంలోని అనంతగిరి అడవికి ధారూరు మండలం కొండాపూర్ కుర్దు గ్రామానికి చెందిన ఎం.రాములు అనే వ్యక్తి శుక్రవారం మధ్యాహ్నం సిగరేట్ తాగూతూ అడవికి నిప్పు పెట్టాడు. దాదాపు 15 ఎకరాల వరకు నిప్పు అంటుకొని మొక్కలు, చెట్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ విషయాన్ని అటవీ శాఖ సిబ్బంది గుర్తించి పట్టుకున్నారు. నిజాన్ని ఒప్పుకోవడంతో రాముపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

### విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన..



దోమ, మార్చి 7: విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని దోమ మండల విద్యాధికారి వెంకట్ అన్నారు. మండల పరిధిలోని గూడూరు, దొంగ ఎన్కెపల్లి, రత్నానాయక్ తండా పాఠశాలలను మండల విద్యాధికారి వెంకట్ శుక్ర వారం సందర్శించి తరగతి గదులలో వి ద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వారంలో మూడు రోజులు తప్పని సరిగా విద్యార్థులకు గుండ్లు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ నెల 15వ తేదీ వరకు విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా ఎండ్‌లైన్ టెస్ట్ నిర్వహించి మార్కులను ఆన్‌లైన్ లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు ఎంఈవో సూచనలు చేశారు.

# భూమి కబ్జాపై విచారణ



వికారాబాద్, మార్చి 7: ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వికారాబాద్ మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు. శుక్రవారం వికారాబాద్ మండలం పీరంపల్లి గ్రామంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని గ్రామస్తుల సమక్షంలో పంచనామా చేశారు. గత సోమవారం వీరంపల్లి గ్రామస్తులు కలెక్టర్‌కు ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఆర్ఐ సురేశ్ విచారణ చేపట్టారు. ఫిర్యాదులో పేర్కొన్న ప్రకారం పీరంపల్లి గ్రామంలోని 172 సర్వే నెంబర్‌లో కొందరు పట్టా భూమి కొనుగోలు చేసి దాని పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని తెలిపారు. విచారణలో భాగంగా సర్వేయర్‌తో సర్వే నిర్వహించారు. సర్వేయర్ ఇచ్చే రిపోర్ట్‌పై తదుపరి చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు.

## పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



కులకచర్ల, మార్చి 7 : పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ ఆకాంక్షించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి భోజన వసతులను, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రేడింగ్‌లో పాసయ్యే విధంగా చూడాలన్నారు. దీనికి గాను విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని సూచించారు. విద్యార్థులు పరీక్షలంటే భయపడకుండా పరీక్షలు అంటే వారి ప్రతిభను గుర్తించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌వో దేవి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.


# పేదల సంక్షేమమే సర్కార్ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

బషీరాబాద్, మార్చి 7 : మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తాండూరు శాసన సభ్యులు బుయ్యని మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 98 మంది లబ్దిదారులకు రూ.98,11,368 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమా వేశంలో మాట్లాడారు. గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఎక్కువ సమయం ఉండాలన్నారు. పైపులైన్లు లీకేజీ, బోర్ల మరమ్మతులు ఉంటే వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు. లాగ్ బుక్‌లో ఇష్టం వచ్చినట్లు సంతకాలు చేయవద్దని హెచ్చరించారు.తాగునీటి సమస్య ఉంటే ఏఈలకు చెప్పాలని సూచించారు. ఉపాధి హామి పనులు త్వరగా చేయించాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామి ప్రజా వేదికలో పాల్గొని ప్రసంగించారు.

## చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం



యాలాల, మార్చి7:యాలాల మండలం సంగెం గ్రామానికి చెందిన భానుప్రియ, శివకుమార్‌ల తొమ్మిది నెలల కుమారుడు వశిష్ట అరుదైన కాలేయ వ్యాధి (బైలేరియా అట్రేసై) వ్యాధితో బాధ పడుతున్నాడు. శుక్రవారం ఆర్‌బీవోఎల్ ఎండీ సరళా రెడ్డి, ఆ కంపెనీ సీఈవో శ్రీనివాస్‌రెడ్డి దంపతులు బాధిత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు.

## నేడు మహిళా దినోత్సవం సందర్భంగా 5కే రన్

సిటీబ్యూరో, మార్చ్ 7(నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ విమెన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ యాక్షన్ 2025 పేరిట 5కే రన్ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. శనివారం ఉదయం ఆరుగంటలకు పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి లు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా జుంబాడ్యాన్స్, ఫన్ ఈవెంట్స్‌తో పాటు 2కే రన్, 5కే రన్‌లు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఉద్యోగినులు, మహిళలు, అందరూ పాల్గొనవచ్చని సీపీ తెలిపారు.

### 11 మంది విద్యార్థులు డుమ్మా

మర్పల్లి, మార్చి 7 :మర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సర రెండో పరీక్షకు 11 మంది విద్యార్థులు హాజరు కాలేదని ఎగ్జామ్స్ ఇన్‌చార్జి మునఖాన్ తెలిపారు

**PUBLIC NOTICE**

General public and interested person (s) are hereby informed that my client **Abdul Majeed Khan S/o.Abdul Hameed Khan,** R/o. Adilabad, T.S agreed to purchased the Agricultural land Admeasuring Ac-1-10.23 Guntas, covered in Sy.No.496/ఆ, of Kankamamidi Village & G.P., Moinabad Mandal RR Dist T.S. from its absolute owner and possessor **Mir Wajahat Ali S/o.Mir Rafath Ali,** R/o. Road No.3, Banjarahills, Hyderabad, T.S and also paid substantial amount towards the part payment of the advance sale consideration amount in respect of the said agricultural land.

In case of any person(s), claimant (s) Banks, Wakf, Endowments have any objection or interest and right in the said property, they may approach to me with their relevant documents and claim within a period of (07) days to submit the proof of their claim. On expiry of the said period my client will finalize the transaction and get the sale deed registered in his favor from them and thereafter no claim shall be entertained.

Sd/- **Zaheer-Ul-Haq, Mohd Moiz Khan, N.Chandra Shekar,** Advocates
H.No.11-5-263, Near Hockey Ground, Red Hills, Hyderabad. Cell: 9849598401

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ **Open Plot for Sale at Shadnagar,** Lakshmi Garden City, Sree Durga Estates, Kamsanpally (V), Farooq Nagar, Commercial Corner (Plot No. 30), 206 Sq.yards. Price: 12,000/- per Sq.yard. Bus Depo to 5 Km. 9247775531 / 9346298485.

**NT-330596**

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



ధారూరు, మార్చి 7:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల పాఠశాలలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ధారూరు శుభం ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ధారూరు, మార్చి 7: మండల కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో మండల విద్యాధికారి బాబుసింగ్ కు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మండల విద్యాధికారికి నూతన విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం సభ్యులు సన్మానం చేశారు. కార్యక్రమంలో ధారూరు ఎంపీడీవో నర్సిములు, ధారూరు మండల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కడియాల వెంకట చంద్రశేఖర్, బసిరెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల సామాజిక తనిఖీపై ప్రజావేదిక

బషీరాబాద్, మార్చి 7 : మండలంలో 2023-2024కు సంబంధించిన ఉపాధి హామి పథకం ద్వారా చేపట్టిన రూ. 4కోట్ల68లక్షల49వేల903 పనులపై శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో 15 వ సామాజిక తనిఖీల ప్రజావేదికను నిర్వహించారు. ఉపాధి పనులకు సంబంధించి ఖర్చు చేసిన నిధులను వివరించారు. మండలంలో మొత్తం 707 పనులను చేపట్టారని, ఇందులో రూ. 4కోట్ల 53లక్షల48వేలు కూలీలకు వేతనాలుగా చెల్లించినట్లు తెలిపారు. మెటీరియల్‌కు 14లక్షల99వేల149 చెల్లించినట్లు వెల్లడించారు. మస్టర్లలో అవకతవకలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు రూ. 2లక్షల99వేల149 రికవరీకి ఆదేశించారు. ఈ మేరకు 41వేలు జరిమానా విధించారు. డీఆర్‌డీవో శ్రీనివాస్, ఏపీడీ సరళ, అంబుడ్స్‌మెన్ రాములు, సోషల్ అడిట్ సేక్షన్ మెనేజర్ భార్గవి, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏపీవో శారద, ఎంపీవో శంకర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




ప్రజా వేదికలో పాల్గొన్న అధికారులు

## ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు..



కులకచర్ల, మార్చి 7 :మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో శుక్రవారం ఎల్లమ్మతల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ గౌడ సంఘం, గ్రామస్తుల ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల సందర్భంగా గ్రా మంలో మహిళలు బోనాలతో ఊరే గింపుగా వెళ్లి అమ్మవారి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు.

## రూ. 65.90 లక్షల విలువైన డ్రగ్స్ దహనం

సిటీబ్యూరో, మార్చి 7 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ ఎక్సైజ్ డివిజన్‌లోని 5ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ల పరిధిల్లో పట్టుబడిన రూ.65.40లక్షల విలువైన గంజాయి, డ్రగ్స్‌ను శుక్రవారం ఆబ్కారీ అధికారులు కాల్చివేశారు. చార్మినార్ , ధూల్ పేట్ , ముషీరాబాద్, నాంపల్లి, నారాయణగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 47 కేసుల్లో మొత్తం 121.36కిలోల గంజాయి, 1.40కేజీల హషిష్ ఆయిల్ వంటి మత్తు పదార్థాలు పట్టుబడ్డాయి. దీంతో డిస్పోజల్ అధికారి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కేఏబీ శ్రాస్తీ అదేశాల మేరకు శుక్రవా రం ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో షాద్‌నగర్‌లోని జీజే మల్టీకావ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో గంజాయిని, డ్రగ్స్‌ను దహనం చేశారు. దహనం చేసిన డ్రగ్స్ విలువ 65.90 లక్షలుగా ఉంటుందని అధికారులు వెల్లడించారు.

## విదేశీ మత్తు పదార్థం పట్టివేత

సిటీబ్యూరో, మార్చి 7, (నమస్తే తెలంగాణ): విదేశాల్లో సాగయ్యే సువాసన కలిగిన ఓజీ కుష్(హైబ్రిడ్ గంజాయి) విక్రయిస్తున్న వ్యక్తిని ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.1.40లక్షల విలువ చేసే 33.26 గ్రాముల ఓజీకుష్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌టీఎఫ్ సీఐ నాగ రాజు కథనం ప్రకారం...విదేశాల నుంచి బెంగూళూరు, ఢిల్లీ ప్రాంతాలకు సరఫరా అయ్యే ఓజీ కుష్‌ను ఎక్కువ రాజస్థాన్ ప్రాంతాలకు చెందిన వారు వినియోగిస్తారు. ఈ మత్తు పదార్థాన్ని హైదరాబాద్‌లో గ్రామ్‌కు రూ. 4వేల నుంచి రూ.5వేల చొప్పున విక్రయిస్తారు. ఈ క్రమంలో ఎండీ సాజిద్ రాజస్థాన్ నుంచి తక్కువ ధరకు ఓజీకుష్‌ను కొనుగోలు చేసి మేడ్చల్ జీడిమెట్ల ప్రాంతంలో విక్రయిస్తున్నాడు. సమాచా రం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు నిం దితుడిని అరెస్ట్ చేసి.. మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకు న్నారు. విచారణలో ఎండీ మోహినుద్దీన్ సూచన మేరకు కమీషన్ ప్రాతిపదికన మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు వెల్లడించాడు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962